# మార్చి 22న బిఎస్ఎన్ఎల్ఇయు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించండి!

# రక్తదాన శిబిరాలను నిర్వహించండి

## బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ సెంట్రల్ హెడ్‌క్వార్టర్స్ సర్క్యులర్ నెం. బిఎస్ఎన్ఎల్ఇయు/102 (సర్క్యులర్ నెం. 3), తేది 3.2.2009

2001 మార్చి 21, 22 తేదీలలో విశాఖపట్నంలో జరిగిన టెలికం ఉద్యోగుల జాతీయ సదస్సులో బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ క్లాస్-3 (నంబూదిరి), ఆల్ ఇండియా టెలిగ్రాఫ్ ట్రాఫిక్ ఎంప్లాయీస్ యూనియన్ క్లాస్-3, ఆలిండియా పి&టి ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్, ఆల్ ఇండియా టెలికం సివిల్‌వింగ్ ఎంప్లాయీస్ యూనియన్ గ్రూప్ సి&డి, ఇండియన్ టెలికం ఎంప్లాయీస్ యూనియనఎ- లైన్‌స్టాఫ్ & గ్రూప్-డి, ఆల్ ఇండియా టెలికం ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసెస్ ఎంప్లాయీస్ యూనియన్ మరియు ఆల్ ఇండియా టెలిగ్రాఫ్ ట్రాఫిక్ ఎంప్లాయీస్ యూనియన్ టెలిగ్రాఫ్ మెన్ & గ్రూప్-డి- ఈ ఎనిమిది యూనియన్ల కలయికతో బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ ఏర్పడింది. పి&టి యూనియన్ల ప్రముఖ నాయకులు కా॥ శిశిర్‌భట్టాచార్జి, కా॥ మోనీబోస్ ప్యాట్రన్లుగా ఎన్నికయ్యారు. వ్యవస్థాపక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కా॥ జె.ఎన్. మిశ్రా, కా॥ వి.ఎ.ఎన్. నంబూదిరి ఎన్నికయ్యారు. ఇప్పటివరకూ ఇవే పోస్టులలో కొనసాగుతున్నారు.

2009 మార్చి 22 నాటికి బిఎస్ఎన్ఎల్ఇయు ఏర్పడి 8 సంవత్సరాలు అవుతుంది. ఈ ఎనిమిది సంవత్సరాలలో అనేక కార్యక్రమాలను, పోరాటాలను ఉధృతంగా నిర్వహించాము. కార్మిక ప్రయోజనాలు సాధించేందుకు నిరంతరం ప్రయత్నించాము. డిఓటి అధీనంలో ఉన్న టెలికం సర్వీసులను బిఎస్ఎన్ఎల్ పేరుతో ఒక ప్రభుత్వరంగ సంస్థగా మార్చటాన్ని వ్యతిరేకించాము. కార్పొరేటీకరణ అనేది ప్రైవేటీకరణకు మొదటి మెట్టు కాబట్టి వ్యతిరేకించాము. కాని ఆనాడు గుర్తింపులో ఉన్న ఫెడరేషన్లు కార్పొరేటీకరణకు అంగీకరించిన ఫలితంగా బిఎస్ఎన్ఎల్ ఏర్పడింది. ఆనాటికి మైనారిటీ యూనియన్‌గా ఉన్నందున, రెండుసార్లు సమ్మెలు చేసినప్పటికీ, కార్పొరేటీకరణను ఆపలేకపోయాము.

బిఎస్ఎన్ఎల్ ఏర్పడిన అనంతరం, దాని ఆర్థిక పటిష్టతను కాపాడి ప్రైవేటు టెలికం కంపెనీలతో జరిగే తీవ్రమైన పోటీలో నిలదొక్కుకుని అభివృద్ధి చెందేందుకు మరియు కార్మిక ప్రయోజనాలు సాధించేందుకు నిరంతరం పోరాడాము. 2007 జులై 11న జరిగిన సమ్మెలో ఎగ్జిక్యూటివ్స్, నాన్ ఎగ్జిక్యూటివ్స్ అందరూ ఐక్యంగా పాల్గొన్నారు. మొబైల్ లైన్స్ ఎక్విప్‌మెంట్ కొనుగోలు టెండరు రద్దు చేయకుండా ఉండేందుకు ప్రభుత్వం మరియు మొబైల్ సేవలు మరింత అందుబాటులోకి తెచ్చేందుకు ఈ సమ్మె ఉపయోగపడింది. బిఎస్ఎన్ఎల్ నాన్-ఎగ్జిక్యూటివ్స్ మరియు ఎగ్జిక్యూటివ్స్ యూనియన్ల, అసోసియేషన్ల జాయింట్ ఫోరం ఆధ్వర్యంలో బిఎస్ఎన్ఎల్ సంస్థ మరియు ఉద్యోగుల ప్రయోజనాలు కాపాడేందుకు అనేక పోరాటాలు జరిగాయి. ఈ పోరాటాలన్నింటిలో అన్ని వేళలా బిఎస్ఎన్ఎల్ఇయు ముందున్నది.

డిసెంబర్ 2004 ఉండి బిఎస్ఎన్ఎల్ నాన్-ఎగ్జిక్యూటివ్స్ గుర్తింపు యూనియన్‌గా బిఎస్ఎన్ఎల్ఇయు ఉన్నది. డిసెంబరు 2004లో రహస్య ఓటింగు పద్ధతిలో జరిగిన వెరిఫికేషన్లో బిఎస్ఎన్ఎల్ఇయు గెలిచింది. అదే విధంగా మూడవ, నాలుగవ వెరిఫికేషన్లలో కూడా భారీ మెజారిటీలతో గెలిచింది. డిసెంబరు 2004 నుండి ఏకైక గుర్తింపు యూనియన్‌గా కొనసాగుతున్నది. కార్మికులకు అనుకూలమైన విధానాలను అవలంబిస్తూ కార్మికుల ప్రగతి కోసం నిరంతరం పోరాడుతున్నందున ఈ ఘన విజయాన్ని బిఎస్ఎన్ఎల్ఇయు సాధించింది. కార్మికుల నుండి ఈ విధంగా నిరంతరం లభిస్తున్న మద్దతు బిఎస్ఎన్ఎల్ఇయు బాధ్యతను మరింత పెంచింది. ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక నయా ఉదారవాద విధానాలు పేద ప్రజల జీవితాలను దిగజార్చాయి. కార్మికహక్కులపై దాడి కొనసాగుతున్నది. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ప్రభుత్వ ఎజెండాలో ప్రధాన అంశంగా వుంటున్నది. కార్మిక వ్యతిరేక చట్టాలు ఒక దాని తరువాత ఒకటి ఆమోదించబడుతున్నాయి. ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ ప్రజా వ్యతిరేక విధానానలకు వ్యతిరేకంగా సిపిఎస్‌టియు (కమిటీ ఆఫ్ పబ్లిక్ సెక్టర్ ట్రేడ్ యూనియన్స్), ట్రేడ్ యూనియన్ల స్పాన్సరింగ్ కమిటీ, ప్రజా సంఘాల వేదికలు నిర్వహించిన అన్ని ఆందోళనలలో పోరాటాలలో

బిఎస్ఎన్ఎల్ఇయు పాల్గొన్నది.

ఐపిఓ (ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్) పేరుతో బిఎస్ ఎన్ఎల్‌లో డిజిన్వెస్టుమెంటు అమలుచేయాలని ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని బిఎస్ఎన్ఎల్ఇయు వ్యతిరేకించింది. యూనియన్లను సంప్రదించకుండా ఐపిఓ అమలు చేయం అనే హామీని మంత్రి నుండి సాధించటం జరిగింది. ఎన్ఎఫ్ టిఇ గుర్తింపు యూనియన్‌గా ఉన్నప్పుడు ఎన్ఎఫ్‌టిఇ-ఎఫ్ఎన్‌టిఓ కూటమి ఆమోదంతో విఆర్ఎస్/సిఆర్ఎస్ అమలుకు మేనేజిమెంటు రూపొందించిన ప్రణాళికను అమలు చేయనీయకుండా బిఎస్ఎన్ఎల్ఇయు ఆపివేసింది.

గుర్తింపు పొందినప్పటి నుండి బిఎస్ఎన్ఎల్ఇయు అనేక సమస్యలు పరిష్కరించింది. ఈ విధంగా పరిష్కరించిన 101 సమస్యల గురించి తెలియజేస్తూ బిఎస్ఎన్ఎల్ఇయు ప్రచురించిన బుక్‌లెట్‌ను మీరు చూసి వుంటారు. కానీ త్వరలో పరిష్కరించాల్సిన సమస్యలు కూడా అనేకం వున్నాయి. వెరిఫికేషన్ సందర్భంగా కార్మికుల ముందుంచిన 30 డిమాండ్స్‌ను పరిష్కరించాల్సిన బాధ్యత బిఎస్ఎన్ఎల్ ఇయుకి వున్నది.

బిఎస్ఎన్ఎల్ఇయుని మరింత పటిష్టం చేయాలి. ఇప్పుడున్న సభ్యుల సంఖ్య 1,35,000. కానీ ఇది చాలదు. మన సభ్యత్వాన్ని మరింత పెంచాలి. వెరిఫికేషన్లో సాధించిన విజయాన్ని, ఆ తరువాత లభించిన గుర్తింపుని వినియోగించి మన సభ్యత్వాన్ని పెంచాలి. కొత్త సభ్యులను చేర్చుకునే కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించండి. యూనియన్ చందా రికవరీ ఫారంలను కొత్త సభ్యులతో పూర్తి చేయించి సిద్ధంగా వుంచండి. జూలై నెలలో ఆ ఫారంలను మేనేజిమెంటుకి ఇయ్యవచ్చు. ఈలోగా జూలై వరకూ కొత్త సభ్యుల నుండి యూనియన్ చందా ప్రత్యక్షంగా వసూలు చేయండి.

సభ్యత్వాన్ని పెంచటంతోపాటు మన ట్రేడ్ యూనియన్ చైతన్యాన్ని కూడా మనము పెంపొందించుకోవాలి. కార్మికవర్గ భావజాలాన్ని విస్తృతంగా కార్మికుల చైతన్యంలో ఇమడ్చాలి. ప్రజాస్వామిక పద్ధతిలో యూనియన్‌ను నిర్వహించాలి. ఇందుకోసం మనము చైతన్యయుతంగా ప్రయత్నించాలి. సెంట్రల్ హెడ్ క్వార్టర్సు మరియు సర్కిల్ స్థాయిలో ఇందుకోసం ట్రేడ్ యూనియన్ తరగతులు నిర్వహించాలి.

కామ్రేడ్స్, మనము నిర్వహించాల్సిన కర్తవ్యాలు, పూర్తి చేయాల్సిన పనులు అనేకం వున్నాయి. వేతన సవరణ చర్చలు, వేతన ఒప్పందం సత్వరం జరగాలి. క్యాజువల్, కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి. ఆలస్యం లేకుండా ఇంకా అనేక సమస్యలను పరిష్కరించాలి.

31 జనవరి 2009న బిఎస్ఎన్ఎల్ఇయు కేంద్ర కార్యదర్శి సమావేశం, నాలుగవ వెరిఫికేషన్లో మనం ఘన విజయం సాధించిన తరువాత మొదటిసారిగా 2009 మార్చి 22న జరిగే బిఎస్ఎన్ఎల్ఇయు దినోత్సవాన్ని ఘనంగా జరపాలని పిలుపునిచ్చింది. పతాకావిష్కరణ, సభలు పెద్ద ఎత్తున జరపాలని పిలుపునిచ్చింది. జిల్లాస్థాయిలో రక్తదాన శిబిరాలు నిర్వహించాలని పిలుపునిచ్చింది. రక్తాన్ని దానం చేసేందుకు మన కామ్రేడ్సు స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో ముందుకు రావాలి. మనం దానం చేసే రక్తం బీద రోగులకి ఉపయోగపడుతుంది. ప్రతి ఉద్యోగి బ్లడ్‌గ్రూప్‌ను నమోదు చేయించినట్లయితే ఆ బ్లడ్ గ్రూపు రక్తం అవసరమైనప్పుడు ఆ ఉద్యోగిని సంప్రదించవచ్చు. ఈ ప్రయత్నంలో స్థానిక వైద్యశాలలు, వైద్యులు, ఆరోగ్యరంగ సిబ్బంది సహకారం మనకి లభిస్తుంది. ఈ కార్యక్రమానికి విస్తృత ప్రచారం ఇవ్వాలి. ఈ కార్యక్రమానికి సంబంధించిన నివేదికలను ఫొటోలతో సహా సెంట్రల్ హెడ్ క్వార్టర్స్‌కి పంపించాలి.

రక్తదాన శిబిరాల నిర్వహణకు సహకరించాలని కోరుతూ మేనేజిమెంటుకు సెంట్రల్ హెడ్‌క్వార్టర్సు నుండి లెటరు రాస్తాము.

బిఎస్ఎన్ఎల్ఇయు దినోత్సవం సందర్భంగా పైన తెలియజేసిన విషయాలను ఉద్యోగులందరికీ వివరించి వారి మద్దతు పొందాలి. సర్కిల్/జిల్లా కార్యదర్శులందరూ బిఎస్ ఎన్ఎల్ఇయు దినోత్సవం అమలుచేసిన అనంతరం ఫొటోలతో సహా నివేదికలను తయారుచేసి సెంట్రల్ క్వార్టర్సుకి పంపించాలి.

అభినందనలతో
**వి.ఎ.ఎన్. నంబూదిరి**
ప్రధాన కార్యదర్శి
బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్